**Publication: Praja Shakti** **Date: Monday, 22nd December, 2014**

**Edition: Vijayawada**

# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

## ఆంధ్రాబ్యాంకు డిజిఎం కృష్ణారావు



విద్యార్థులతో మాట్లాడుతున్న ఆంధ్రాబ్యాంకు డిజిఎం కృష్ణారావు

**ప్రజాశక్తి - వన్‌టౌన్**

విద్యార్థుల్లో దాగియున్న సృజనాత్మకతను వెలికితీయాలని ఆంధ్రాబ్యాంకు డిజిఎం జిఎస్‌వి కృష్ణారావు అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇండియా ఫస్ట్ సంస్థ నేషనల్ హెడ్ సతీష్‌బాబును ఆయన అభినందించారు. పాతబస్తీలోని ఆర్ఆర్ అప్పారావు వీధిలో ఉన్న బ్యాంకు జోనల్ కార్యాలయంలో రెండో దశ హ్యాపీ ఇండియా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పలు పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులతో డిజిఎం ముచ్చటించారు. ఈ సందర్భంగా సతీష్‌బాబు మాట్లాడుతూ వినూత్న ఆలోచనలతో కూడిన విద్యార్థుల్లో దాగియున్న సృజనాత్మకతను వెలికి తీయాలనే ఉద్దేశ్యంతో ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ హ్యాపీ ఇండియా కార్యక్రమం ద్వారా కృషి చేస్తోందన్నారు. ఆంధ్రాబ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయన్నారు. దేశ వ్యాప్తంగా 15 నగరాలతో పాటుగా విజయవాడలో కూడా ఈ కార్యక్రమాన్ని శని, ఆది వారాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో మాట్లాడి వారి నుండి వినూత్న ఆలోచనలు, పరిష్కారాలను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎజిఎంలు ఎన్ఎస్ఎన్ రెడ్డి, జీవన్ ప్రకాష్, ఇండియా ఫస్ట్ యూనిట్ హెడ్ ఉమా శంకర్, గ్రూప్ హెడ్ సాయిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

A Joint Venture of Bank of Baroda, Legal & General, Andhra Bank